**Dengue vaccine clinical trial at AIIMS, Bibinagar**

# బీబీనగర్ ఎయిమ్స్‌లో డెంగీ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్

ఈనాడు, నల్గొండ: భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో సింగిల్ డోస్ డెంగీ టెట్రావాలెంట్ వ్యాక్సిన్ త్వరలో అందుబాటులోకి రానుంది. అందులో భాగంగా లైవ్ అటెన్యుయేటెడ్(రీకాంబినెంట్, లైయోఫిలైజ్డ్)- డెంగీఆల్' పేరిట క్లినికల్ ట్రయల్ నిర్వహిస్తున్నట్లు ఐసీఎంఆర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇందు కోసం మైసూర్ ప్రాంతంలోని జేఎస్ఎస్ వైద్య కళాశాల, బెంగళూరు వైద్య కళాశాలతోపాటు యాదాద్రి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను ఎంచుకున్నట్లు చెప్పింది. ఈ ట్రయల్ ప్రక్రియలో ఆరోగ్యవంతులైన 10 వేల మందికి పైగా ఔత్సాహికులు పాల్గొంటున్నట్లు పేర్కొంది. ఇందులో 70% మంది ఇప్పటికే వ్యాక్సిన్ ట్రయల్స్‌లో పాల్గొన్నారని, మిగిలిన 30% మందికి దశలవారీగా నిర్వహించనున్నట్లు పేర్కొంది.